435 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారం రోజుల వ్యవధిలోనే 435 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారకులుగా మారుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. కమిషనరేట్ పరిధిలోని 16 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మొత్తం 435 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇందులో 306 మంది ద్విచక్ర వాహనదారులు, 30 మంది మూడు చక్రాల వాహనదారులు, 4 చక్రాల వాహనదారులు 97 మంది, భారీ వాహనాల డ్రైవర్లు ఇద్దరు చొప్పున కేసులు నమోదయ్యాయి. 21 నుంచి 30 ఏళ్ల వయస్సు ఉన్న వారే అధికంగా మద్యం తాగి వాహనాలను నడిపారని, వీరిపై 183 కేసులు నమోదు కాగా, 31 నుంచి 40 ఏళ్ల వయస్సు వారిపై 154 కేసులు నమోదయ్యాయి. ఎంతో బాధ్యతాయుతంగా ఉండాల్సిన యువతరం మద్యం తాగివాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయని పోలీసులు తెలిపారు.

వంశీ కృష్ణారెడ్డికి అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు



జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ వంశీ కృష్ణారెడ్డికి అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేస్తున్న యాక్ట్ నౌ సంస్థ ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్య, పరిశోధన రంగాల్లో చేసిన కృషికి గాను జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ వంశీ కృష్ణారెడ్డిని యాక్ట్ నౌ వాలంటరీ ఆర్గనైజేషన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది. హైటెక్స్ ఎగ్జిబిషన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అవార్డును అందించి సత్కరించారు. ఆవిష్కరణలు, సేవ, నాయకత్వ స్ఫూర్తిని నింపే వ్యక్తులకు యాక్ట్ నౌ ఇంటర్నేషనల్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డులు ఇచ్చి సత్కరిస్తోంది. వాతావరణ కాలుష్య పర్యవేక్షణ, సహజ వనరుల నిర్వహణకు స్థానిక సాంకేతికత వినియోగం వంటి అంశాల్లో డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి చేసిన విశేష కృషికిగాను అవార్డు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. వంశీ కృష్ణారెడ్డి తన పరిశోధనలతో విద్య, పర్యావరణ సవాళ్లకు ఆచరణాత్మక పరిష్కారాలు అందించడంతోపాటు పలు ప్రచురణలు, పరిశోధన పత్రాలు సమర్పించారు.

రేణు అగర్వాల్ ఆత్మకు శాంతి చేకూరాలి



గేటెడ్ కమ్యూనిటీలో కొవ్వొత్తుల ర్యాలీ

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి స్వాన్‌లేక్ గేటెడ్ కమ్యూనిటీలో రేణు అగర్వాల్ హత్య తమనెంతో బాధించిందని అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శైలేష్ తివారి అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రాకేష్ అగర్వాల్ కుటుంబానికి సంఘీభావం తెలిపేందుకు ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు చోల రాజేశ్వర్, పీఎస్ రాజు, కొలుసు చలపతి, జామిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ నూతన కమిటీ



సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు

హైదర్‌నగర్, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీ సీనియర్ సిటిజెన్ భవన్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎంపిక జరిగింది. ఫెడరేషన్ ఆఫ్ సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ నూతన అధ్యక్షుడిగా రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడిగా వేదమూర్తి, కార్యదర్శి జీఎస్ శర్మ, కోశాధికారిగా తిరుమలరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకటేశ్వర రెడ్డి, జాయింట్ సెక్రటరీగా రాఘవేంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు సమస్యల వినతి



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్యను కలిసిన కర్కనాగరాజు

బాలానగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను హెచ్‌ఏఎల్ కార్మిక నాయకుడు కూకట్‌పల్లి నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. సచివాలయంలోని ఆయన చాంబర్‌లో చైర్మన్ కలిసి శాలువాతో సత్కరించి సమస్యలను వివరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ శంకర్, వెంకన్న నాగరాజు వెంట ఉన్నారు.

భరత్‌నగర్ కాలనీ ఎన్నికల బరిలో పోటా పోటీ

ఫతేనగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 28న భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఈ నెల 28న నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆగస్టు 30 నుంచి ఏర్పాట్లు ముమ్మరం చేసిన కాలనీ సభ్యులు ఎన్నికల బరిలో నిలిచే వారి వివరాలు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో రెండు ప్యానల్లు పోటీ పడుతున్నట్లు వారు వెల్లడించారు. ఒక్కో ప్యానల్‌లో 9 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. అధ్యక్ష పదవి కోసం ఈ ఎన్నిక జరుగుతన్నట్లు వారు వివరించారు. అధ్యక్ష పదవి కోసం కందగట్ల భిక్షపతి నేత(ఆటోగుర్తు) సభ్యులుగా శారద రెడ్డి, యశోదమ్మ, చక్రపాణి, చంద్రారెడ్డి, కంచర్ల రవీందర్, భానుప్రకాష్, వెంకట్రావ్, పవన్ నాయుడు భిక్షపతి ప్యానల్ నుంచి పోటీ చేస్తున్నారు. మరో ప్యానల్ నుంచి నాగిరెడ్డి(పెద్దపులిగుర్తు) అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతుండగా ఇదే ప్యానల్ నుంచి సభ్యులుగా నాగేశ్వర్‌రావు, రాంబాబు, వెంకటేశ్, లలితయాదవ్, ఏ.రాజు, నరేష్‌కుమార్, పెద్దబాబు డేవిడ్, కే. అపర్ణ చౌదరీ పోటీ పడుతున్నారు. ఈ నెల 28న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలవరకు వాకర్స్ పార్కులో ఉన్న ఆర్‌డబ్ల్యూఏ కార్యాలయంలో జరిగే ఈ ఎన్నికలో 660 మంది కాలనీ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటింగ్ పూర్తయిన అనంతరం అదే రోజు రాత్రి ఎన్నికల ఫలితాలు, విజేతల పేర్లను ప్రకటించనున్నారు. ఎన్నికల అధికారిగా సురేందర్‌గౌడ్ బాధ్యతలు నిర్వహించనున్నారు.

నేడు జీహెచ్ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చునని తెలిపారు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

ఇష్టానుసారంగా దాటేస్తున్నారు!

- జేఎన్‌టీయూ- కేపీహెచ్‌బీ మధ్య యూటర్న్‌లో జాతీయ రహదారి క్రాస్ చేస్తున్న పాదచారులు
- వాహనాలు ఢీకొని నిత్యం ప్రమాదాలు
- పాదచారులు, వాహనదారుల మధ్య వాగ్వాదాలు, గొడవలు
- వంతెనను వినియోగించని ప్రజలు



యూ టర్న్‌లో వాహనాల మధ్య లోంచి రోడ్డు దాటుతున్న పాదచారులు



యూ టర్న్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీ ఆర్టీసీ బస్టాపునకు మధ్యలో విజయ్ టెక్స్‌టైల్స్ ముందు ముంబై జాతీయ రహదారిపై ఉన్న యూ టర్న్ ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇక్కడ వాహనదారులకు పెద్దగా ప్రమాదం లేకపోయినా పాదచారులు మాత్రం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని దాటాల్సిందే. నిత్యం చిన్నచిన్న ప్రమాదాలతో పాటు గొడవలు కూడా చోటు చేసుకుంటున్నాయి. జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు ఇక్కడప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రెమెడీ హాస్పిటల్ యూ టర్న్..

బాచుపల్లి, నిజాంపేట, నిజాంపేట రోడ్డు పరిసర ప్రాంతాలు, ప్రగతినగర్, హెచ్‌ఎంటీ హిల్స్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ఐటీ కంపెనీల క్యాబ్‌లు జేఎన్‌టీయూ తర్వాత వచ్చే యూ టర్న్ నుంచి మళ్లీ జేఎన్‌టీయూ చౌరస్తా మీదుగా ఐటీ కారిడార్‌కు చేరుకుంటాయి.

- కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్ నుంచి రోడ్డు నంబర్-1, కూకట్‌పల్లి నుంచి వచ్చే వాహనదారులు హెచ్‌ఎంటీ శాతవాహనగర్, భాగ్యనగర్ కాలనీ, శంషీగూడ, ఎల్లమ్మబండ, ఆల్విన్ కాలనీ, జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాలకు చేరుకోవాలంటే ఇక్కడే యూ టర్న్ తీసుకుంటారు. దీంతో ఇక్కడ వాహనాలు ఎక్కువగా ఉంటుంది.
- ఉదయం, సాయంత్రం అన్న తేడా లేకుండా అన్నీ సమయాల్లో పాదచారులు ఇక్కడే రోడ్డు దాటుతుంటారు. దీంతో నిత్యం ఇక్కడ ప్రమాదాలు జరిగి వాహనదారులు, పాదచారుల మధ్య గొడవలు జరుగుతున్నాయి.
- ఇక్కడ కేపీహెచ్‌బీ సర్వీస్ రోడ్డులో ఉన్న షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్ హోటల్స్‌లో వేల మంది పని చేస్తున్నారు. వీరు వెనక్కి వెళ్లి తిరిగి రావాలంటే అర కిలోమీటరు వెళ్లాలి. అలా ముందుకు వెళ్దామన్నా అదే పరిస్థితి. దీంతో సమయం ఆదా కోసం కాస్త గ్యాప్ దొరికితే చాలు జాతీయ రహదారి దాటేస్తున్నారు. ఈ క్రమంలో వారికి వాహనాలు తగులతుఉన్నాయి. మమ్మల్ని చంపేస్తారా అని వాహనదారులను పాదచారులు ప్రశ్నిస్తుండటంతో గొడవలు జరుగుతున్నాయి.
- యూటర్న్‌లో వాహనాలకు అడ్డుగా పాదచారులు పరిగెత్తడం వల్ల ముందు వెళ్తున్న వాహనదారుడు షడన్‌గా బ్రేక్ వేసి ఆగిపోతున్నాడు. దీంతో వెనకాల వస్తున్న వాహనాలు అతడిని ఢీకొటున్నాయి. దీంతో నిత్యం ప్రమాదాలు, గొడవలకు యూ టర్న్ కేరాఫ్‌గా నిలుస్తోంది.

పాదచారులకు అవగాహన కల్పిస్తున్నాం

ఎక్కడ పడితే అక్కడ పాదచారులు రోడ్డు దాటకుండా మా వంతు ప్రయత్నం చేస్తున్నాం. జేఎన్‌టీయూ చౌరస్తా లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉపయోగించుకోవాలి. ఇప్పటికే యూ టర్న్ వద్ద పాదచారులు రోడ్డు దాటకుండా అవగాహన కోసం బోర్డు ఏర్పాటు చేశాం. తొందర పాటు కోసం ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు. కాస్త ఆలస్యం అయినా అందరూ ఎక్కడైతే రోడ్డు దాటుతున్నారో అక్కడ మాత్రమే దాటాలి. **- జానయ్య, ఎస్‌హెచ్‌వో ట్రాఫిక్, కేపీహెచ్‌బీ**

బోర్డుపెట్టినా ప్రయోజనం లేదాయె!

యూ టర్న్ వద్ద ప్రమాదం పొంచి ఉందని అధికారులు బోర్డు పెట్టారు. అందులో మరో 70 అడుగుల దూరంలో పాదచారుల వంతెన ఉందని ఫొటో కూడా ప్రింట్ చేశారు. అయినా ప్రయోజనం ఉండటం లేదు. రోజూ వందలాది మంది జాతీయ రహదారి దాటేస్తున్నారు. ఇక్కడ ఎక్కువ మంది నిరక్ష్య రాస్యులు రోడ్డు దాటుతుండగా.. అక్షరాస్యులు కూడా బస్సులో సీటు కోసం హైటెక్‌సిటీ వైపు వెళ్లే రన్నింగ్ బస్సు పరుగెట్టుకుంటూ వెళ్లి ఎక్కుతున్నారు.



ఓల్డుబోయినపల్లిలో ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే కృష్ణారావు



ప్రార్థనలో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఘనంగా మిలాద్-ఉన్-నబీ

అల్లాపూర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మహమ్మద్ ప్రవక్త 1500 జన్మదినాన్ని పురస్కరించుకుని అల్లాపూర్ డివిజన్‌లో ఆదివారం ప్రత్యేక మిలాద్-ఉన్-నబీ జులూస్ (ఊరేగింపు) కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నాయకులు, నమాజీలు పాల్గొన్నారు.

బడే మజీద్ వద్ద..

ఓల్డుబోయినపల్లి, (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ బడే మజీద్ వద్ద మిలాదున్ నబీ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వేడుకలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముద్దం నర్సింహ యాదవ్ తనయుడు ముద్దం మల్లికార్జున్‌యాదవ్ ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్‌ను ఆయన కుమారున్ని శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌నగర్‌లో..

హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి): ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్ దర్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫారూఖ్, ఖలీమ్, షేక్‌అలీ, అలీమ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

హైదర్‌నగర్, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యచికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 47మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.20,74,500 చెక్కులను ఆదివారం వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో పీఏసీ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరమని అన్నారు. సీఎం సహాయనిధి పేదలకు ఆపన్నహస్తంలా ఉపయోగపడుతుందన్నారు. అర్హులందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, నాయినేనీ చంద్రకాంత్‌రావు, మారబోయిన రాజుయాదవ్, కాఫూరి అనీల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సగర సంఘం

జగద్గిరిగుట్ట సగర సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగర సంఘం అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్



పాదయాత్రలో సమస్యలు తెలుసుకుంటున్న బండి రమేష్, యుగంధర్‌రెడ్డి

బాలానగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం బాలానగర్ డివిజన్ దిల్‌కుషనగర్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. స్థానికంగా రాత్రి పూట పోకిరీల బెడద ఎక్కువగా ఉన్నదని, వర్షపు నీటి కాలువలు, వీధి దీపాలు, రోడ్లను వేయాల్సిన అవసరం ఉందని వారు బండి రమేష్‌కు వివరించారు. దీనిపై స్పందించిన ఆయన స్థానికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పాదయాత్ర కొనసాగుతుందని స్థానికులకు హామీ ఇచ్చారు. ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పాదయాత్రలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు తెలియజేసి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. గోవర్ధన్ గౌడ్	9154299633.
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.నిఖిల్ రెడ్డి	9701365524.
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482.
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683.
కూకట్‌పల్లి, కెసాయి ప్రసన్న, ఏఈ	7995007398.
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336.
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్	9909732030.
హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ	7995009083.
ఆల్విన్‌కాలనీ, ఎస్.శరవాణి, ఏఈ	7337557252.

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు. రమేష్	9949994029.
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965.
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270.
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636.
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270.
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691.
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473.
ఫతేనగర్- పాడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 17, వంకాయ 23, బెండకాయ 38, పచ్చి మిర్చి 28, బజ్జి మిర్చి 35, కాకరకాయ 32, బీరకాయ 38, క్యాబేజీ 18, బీన్స్ 45, క్యారెట్ 40, గోబి పువ్వు 25, దొండకాయ 35, చిక్కుడుకాయ 45, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 57, ఆలుగడ్డ 23, కీర 20, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 23, కంద 55, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆకాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ధూల్‌పేటలో గంజాయి ముఠా అరెస్ట్

8.2 కిలోల 'సరుకు' స్వాధీనం



నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న ఎక్సైజ్ సిబ్బంది

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ధూల్‌పేట్‌లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. వారి నుంచి గంజాయి ప్రెస్సింగ్ మిషన్‌తో పాటు 8.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ధూల్‌పేట దిలావర్ గంజ్ ప్రాంతానికి చెందిన రాజ్ అలియాస్ కబూతర్‌వాలా రాజాసింగ్, తుల్జారాం సింగ్‌లు ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి దందా చేస్తున్నారు. ఒడిషాకు చెందిన ఆనంద్ కుమార్, ప్రకారీ దీపక్ నుంచి గంజాయి తెప్పించి నగరంలో విక్రయిస్తున్నారు. వీరికి ధూల్‌పేట్‌కు చెందిన దుర్గేష్ సింగ్, రోహిత్ సింగ్ సహకరిస్తున్నారు. వీరి దందాపై పక్కా సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీం దిలావర్‌గంజ్‌లోని ఓ ఇంటిపై దాడి చేసింది. ఎక్సైజ్ సిబ్బంది కబూతర్‌వాలా రాజాసింగ్, తుల్జాసింగ్‌ను అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 4 లక్షల విలువైన 8.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సరఫరా, విక్రయం చేస్తున్న ఆనంద్ కుమార్, దీపక్, దుర్గేష్ సింగ్, రోహిత్ సింగ్‌లు పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీమ్‌లీడర్ అంజిరెడ్డి తెలిపారు.

హాస్టల్‌పై దాడిచేసిన వారిని శిక్షించాలి : శివ చౌదరి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీలో శనివారం రాత్రి హాస్టల్‌పై దాడిచేసిన బీఆర్ఎస్‌వీ నాయకుడు దుర్గా ప్రసాద్ గ్యాంగ్‌ను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు గాదె శివ చౌదరి డిమాండ్ చేశారు. మద్యం మత్తులో హాస్టల్‌లో చొరబడి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా హాస్టల్ ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి వీరంగం సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆదివారం శివ చౌదరి హాస్టల్‌ను సందర్శించి బాధితులను పరామర్శించారు. ఆకతాయిల ఆగడాలకు పోలీసులు కళ్లెం వేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసులను కోరారు. ఇక్కడ జరిగిన దాడి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ఈ రోడ్డును బాగుచేయరూ?



అధ్వానంగా కూకట్‌పల్లి కోర్టుకు వెళ్లే దారి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి కోర్టుకు వెళ్లే దారి అధ్వానంగా తయారైంది. నిత్యం వందల సంఖ్యలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులతో రద్దీగా ఉండే ఈ మార్గం అభివృద్ధికి నోచుకోలేదు. గుంతలు పడి అందులో నీరు చేరడంతో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్ ఆర్వోబీ కింద నుంచి వచ్చే మార్గంతో పాటు కైత్లాపూర్ నుంచి వచ్చే మార్గం కూడా ఇలాగే తయారైంది. దీంతో కోర్టుకు వచ్చే రెండు మార్గాలు కూడా ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడ్డాయి. జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు స్పందించి ఈ రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

435 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారం రోజుల వ్యవధిలోనే 435 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారకులుగా మారుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. కమిషనరేట్ పరిధిలోని 16 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మొత్తం 435 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇందులో 306 మంది ద్విచక్ర వాహనదారులు, 30 మంది మూడు చక్రాల వాహనదారులు, 4 చక్రాల వాహనదారులు 97 మంది, భారీ వాహనాల డ్రైవర్లు ఇద్దరు చొప్పున కేసులు నమోదయ్యాయి. 21 నుంచి 30 ఏళ్ల వయస్సు ఉన్న వారే అధికంగా మద్యం తాగి వాహనాలను నడిపారని, వీరిపై 183 కేసులు నమోదు కాగా, 31 నుంచి 40 ఏళ్ల వయస్సు వారిపై 154 కేసులు నమోదయ్యాయి. ఎంతో బాధ్యతాయుతంగా ఉండాల్సిన యువతరం మద్యం తాగివాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయని పోలీసులు తెలిపారు.



జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ వంశీ కృష్ణారెడ్డికి అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేస్తున్న యాక్ట్ నౌ సంస్థ ప్రతినిధులు

వంశీ కృష్ణారెడ్డికి అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్య, పరిశోధన రంగాల్లో చేసిన కృషికి గాను జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ వంశీ కృష్ణారెడ్డిని యాక్ట్ నౌ వాలంటరీ ఆర్గనైజేషన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది. హైటెక్స్ ఎగ్జిబిషన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అవార్డును అందించి సత్కరించారు. ఆవిష్కరణలు, సేవ, నాయకత్వ స్ఫూర్తిని నింపే వ్యక్తులకు యాక్ట్ నౌ ఇంటర్నేషనల్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డులు ఇచ్చి సత్కరిస్తోంది. వాతావరణ కాలుష్య పర్యవేక్షణ, సహజ వనరుల నిర్వహణకు స్థానిక సాంకేతికత వినియోగం వంటి అంశాల్లో డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి చేసిన విశేష కృషికిగాను అవార్డు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. వంశీ కృష్ణారెడ్డి తన పరిశోధనలతో విద్య, పర్యావరణ సవాళ్లకు ఆచరణాత్మక పరిష్కారాలు అందించడంతోపాటు పలు ప్రచురణలు, పరిశోధన పత్రాలు సమర్పించారు.


ఎన్టీఆర్‌నగర్ దర్గాలో ప్రార్థనలో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

హైదర్‌నగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మిలాద్ ఏ ఉన్ నబీ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్ దర్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫారూఖ్, ఖలీ మ్, షేక్‌అలీ, అలీమ్, తదితరులు పాల్గొన్నారు.


కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

పాపిరెడ్డినగర్‌లో కార్పొరేటర్ పర్యటన

చందానగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని పాపిరెడ్డినగర్‌లో ఆదివారం ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్, డ్రైనేజీ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

'తెలుగు సాహిత్య విమర్శ' గ్రంథంపై సమావేశం



మాట్లాడుతున్న ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు

రాయదుర్గం, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యం, విమర్శలపై పాశ్చాత్య ప్రభావం ఉన్నప్పటికీ సమాంతరంగా భారతీయ అలంకారిక సంప్రదాయం కూడా మిళితమై ఉందని హెచ్‌సీయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతీ వారం విశిష్ట విమర్శ, విమర్శ గ్రంథాలపై అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాలం వేదికగా జరుగుతున్న ప్రసంగ ధారావాహికలో భాగంగా ఆదివారం ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన ఆచార్య బ్రహ్మానంద తెలుగు సాహిత్య విమర్శ, పాశ్చాత్య ప్రభావం అనే గ్రంథంపై ఆచార్య దార్ల ప్రసంగించారు. కార్యక్రమంలో అరసం కార్యదర్శి ఆనంద్, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు భక్తవత్సల రెడ్డి, అయినవోలు ఉషాదేవి, రచయిత వంకిరెడ్డి రెడ్డప్ప రెడ్డి, హెచ్‌సీయూ తెలుగుశాఖ అధ్యక్షులు పిల్లలమర్రి రాములు పాల్గొన్నారు.

జేసీసీఎఫ్ఎంసీఎస్ఎల్ ఎన్నికలు ఏకగ్రీవం

రాయదుర్గం, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని చిత్రపురి కాలనీ జైన్స్ కార్టర్స్ క్రిక్‌ప్లాంట్ ఓనర్స్ మెయింటెనెన్స్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (జేసీసీఎఫ్ఎంసీఎస్ఎల్) తన మొట్ట మొదటి ఎన్నికలను 1964 తెలంగాణ కో ఆపరేటివ్ సొసైటీస్ చట్టం ప్రకారం నియమించబడిన ఎన్నికల అధికారి పర్యవేక్షణలో జరిగాయి. మొత్తం 11 డైరెక్టర్ స్థానాల్లో 9స్థానాల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. మిగిలిన రెండు స్థానాలను త్వరలో భర్తీ చేయనున్నారు. మొదటి మేనేజింగ్ కమిటీకి అధ్యక్షుడిగా రాహుల్ పట్వా, ఉపాధ్యక్షుడు దీపక్ మర్రిపూడి, సెక్రటరీగా అశ్విన్ కుమార్ దొంతులా, జాయింట్ సెక్రటరీగా రమేష్ యేలం ట్రెజరర్‌గా నీరజ శ్రీరామోజీ. మేనేజింగ్ కమిటీ సభ్యులు కల్లూరి అమరేంద్రరెడ్డి, దూస కవిత, కె.కల్యాణ చక్రవర్తి, కిరణ్‌పట్ట ఎన్నికయ్యారు.


సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ నూతన కమిటీ

సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ నూతన కమిటీ

హైదర్‌నగర్, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీ సీనియర్ సిటిజన్ భవన్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎంపిక జరిగింది. ఫెడరేషన్ ఆఫ్ సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ నూతన అధ్యక్షుడిగా రామచంద్రరెడ్డి, ఉపాధ్యక్షుడిగా వేదమూర్తి, కార్యదర్శి జీఎస్ శర్మ, కోశాధికారిగా తిరుమలరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకటేశ్వరరెడ్డి, జాయింట్ సెక్రటరీగా రాఘవేంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రమాదపు అంచుల్లో..!

- యమపాశాల్లా విద్యుత్ తీగలు.. రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లు
- బెంబేలు పడుతున్న ప్రజలు
- నిర్లక్ష్యధోరణిలో అధికారులు

ఖేల్‌కాలనీ, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్.. ప్రతీ ఒక్కరి నిత్య జీవితంలో ఎంతో కీలకమైంది. అలాంటి విద్యుత్ విషయంలో అవగాహన లేకుంటే ప్రాణానికే ముప్పు వస్తుంది. అయిన విద్యుత్ శాఖలో నిర్లక్ష్య ధోరణి వెంటాడుతోంది. శేరిలింగంపల్లి మంజీరారోడ్డు ప్రారంభం నుంచి గంగారంవరకు మంజీరారోడ్డుకు ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదాలకు కేంద్రంగా మారాయి. ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి విద్యుత్ తీగలు అస్తవ్యస్తంగా ఉండి కిందకు వేలాడుతూ ప్రమాదాలను సూచిస్తున్నాయి. నిత్యం పాదచారులు, వాహనదారుల రాకపోకలతో రద్దీగా ఉండే మంజీరా ప్రధాన రహదారికి ఆనుకుని ఎటువంటి కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఇదే ప్రాంతంలో ఉన్న పాఠశాలలు, కాలేజీలు, దేవాలయాలకు వచ్చే భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. భారీ వర్షాలు పడుతుండగా, విద్యుత్‌వైర్లు నేలకు తాకుతుండడంతో పాదచారులు ఈ రహదారులపై వెళ్లేందుకు జంకుతున్నారు.



చందానగర్ వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక నేలకు తాకుతున్న వైర్లు


లింగంపల్లి ప్రధాన రహదారిపై ప్రమాదభరితంగా ట్రాన్స్‌ఫార్మర్

నేలపై వేలాడుతున్న ఫ్యూజ్‌బాక్సు వైర్లు

ట్రాన్స్‌ఫార్మర్లకు ఆనుకుని ఏర్పాటు చేసిన బాక్సులు చిన్న పిల్లలకు సైతం చేతికందేవిధంగా ఉంటున్నాయి. వందలాది మంది నిత్యం ప్రయాణించే ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ బాక్సులకు కంచెలేకపోవడం, కనీసం వాటిని ఎత్తయిన చోట ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యధోరణి అవలంభిస్తున్నారని వ్యాపారులు వాపోతున్నారు. విద్యుత్ తీగలు నేలకు తాకుతూ ఒకదానితో ఒకటి కలిసిపోవడంతో షార్ట్ సర్క్యూట్ అయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఫ్యూజ్‌బాక్సుల చుట్టూ రక్షణ లేకపోవడం, విద్యుత్ వైర్లు నేలకు తగులుతుండడం వల్ల అప్పుడప్పుడు నిప్పులు వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.



లింగంపల్లి మంజీరా రోడ్డుకు ఆనుకుని చేతికందేవిధంగా ఉన్న విద్యుత్ తీగలు

ప్రమాదమని తెలిసినా అక్కడే వ్యాపారం

లింగంపల్లి మార్కెట్ ప్రధాన రహదారికి అనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదానికి సూచికగా మారింది. రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వాహనాలు కానీ, ఇతర దుకాణాలు ఉన్నా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కనీసం కంచె ఏర్పాటు చేయకపోవడంతో అదే ప్రాంతంలో తోపుడుబండ్ల వారు వ్యాపారాలను సాగిస్తున్నారు. లింగంపల్లి మార్కెట్‌కు ఇక్కడి నుంచే విద్యుత్ సరఫరా అవుతుండగా కనీసం రక్షణలేకపోవడంతో ఈ ప్రాంతంలో ప్రమాదం పొంచి ఉంది. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె వేయడంతో పాటు, నేలకు తాకుతున్న విద్యుత్ వైర్లు, బాక్సులను రక్షణ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

2047 నాటికి ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా భారత్

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

మియాపూర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా బలపడిన దేశంగా భారత దేశం 2047 నాటికి సాధిస్తుందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం మియాపూర్ దీప్తి శ్రీ నగర్ ధర్మపురి క్షేత్రంలో ఉన్న చావిడి చైల్డ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ 20 వ వార్షికోత్సవంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పేద, అనాథ పిల్లలకు సంస్థ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ధర్మపురి క్షేత్రం ట్రస్టీ భారతీయం సత్య వాణి ఆలయాల పురోభివృద్ధికి ఆధ్యాత్మిక చింతన కోసం శాంతి ధరమ్ కోసం ఆమె చేస్తున్న సేవలను కొనియాడారు ఆమె సేస్తున్న సేవలకు తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. హీరో సినీ నటుడు నారా రోహిత్ సంస్థ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ సాయిబాబు రక్షిత్ సైనార్ గ్రూప్ చైర్మన్ రామేశ్వరావు వెంకటేశ్వరరావు సత్య వాణి సంస్థ ఫౌండర్ రాజ్ కుమార్ రెడ్డి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


మియాపూర్ ధర్మపురి క్షేత్రంలో మాట్లాడుతున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

అనురాధకు పరామర్శ

గచ్చిబౌలి, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ నందకుమార్ యాదవ్ సతీమణి అనురాధ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న బండారు దత్తాత్రేయ ఆదివారం లింగంపల్లిలోని నందకుమార్ ఇంటికి వచ్చి పరామర్శించారు. ఆమె త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నందకుమార్‌కు చాలాకాలంగా పరిచయం. బీజేపీ సీనియర్ నాయకులు గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.





పోరాట యోధులకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

1948 పోరాటంలో మహిళల పాత్ర కీలకం

సీపీఐ రాష్ట్ర సభ్యుడు రామకృష్ణ

గచ్చిబౌలి, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ పోరాట వారోత్సవాలు ఆదివారం శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి సీపీఐ కార్యాలయంలో ఉదయం 11గంటలకు వరలక్ష్మి అధ్యక్షతన వారోత్సవాలు నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర సభ్యుడు రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ, ఎన్నో ఉద్యమాలు చేసి, వందలాది ఎకరాల భూములను పేద రైతులకు పంచి ఎంతో మంది కమ్యూనిస్టు నాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. తెలంగాణకు 1948లో అసలైన స్వాతంత్ర్యం లభించిందని, ఈ సందర్భంగా జరిగిన పోరాటంలో 4,500 మంది ఉద్యమకారులు తమ ప్రాణాలు బలిదానం చేశారన్నారు. ఈ ఉద్యమంలో మహిళల పాత్ర కీలకమని ఆయన వివరించారు. కమలాదేవి లాంటి ఎంతోమంది వీర నారీమణులు నవాబుకు వ్యతిరేకంగా ఉద్యమించారని కొనియాడారు. సుమారు మూడువేల గ్రామాలకు విముక్తి కల్పించిన ఘనత మహిళలదేనన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై మరిన్ని ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సమ్మ, చందు యాదవ్, సుధాకర్, సురేష్, కొండయ్య, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యచికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 47మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.20,74,500 చెక్కులను ఆదివారం వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో పీఏసీ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరమని అన్నారు. సీఎం సహాయనిధి పేదలకు ఆపన్నహస్తంలా ఉపయోగపడుతుందన్నారు. అర్హులందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, నాయినేనీ చంద్రకాంత్‌రావు, మారబోయిన రాజు యాదవ్, కావూరి అనీల్, తదితరులు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

ఎమ్మెల్యేను కలిసిన సగర సంఘం

జగద్గిరిగుట్ట సగర సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగర సంఘం అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

మియాపూర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ మయూరినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించారు. మెడికవర్ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డా.రఘుకాంత్ (పల్మనాలజిస్ట్), డా. విక్రం కిశోర్ రెడ్డి (న్యూరాలజిస్ట్) స్థానికులకు వైద్య సేవలు అందించారు. వందలాది మంది కాలనీవాసులు ఈ శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.


కాలనీ వాసులకు వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజావాణి' చక్కటి వేదిక

చందానగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజావాణి' చక్కటి వేదికని చందానగర్ మున్సిపల్ సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ అన్నారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్ నాలుగు డివిజన్లకు చెందిన ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని ఉప కమిషనర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని లబ్ధి పొందాలని ఆమె కోరారు.

శేరిలింగంపల్లిలో...

గచ్చిబౌలి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని జోనల్ పరిపాలన అధికారి సురేష్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

ధూల్‌పేటలో గంజాయి ముఠా అరెస్ట్


నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న ఎక్సైజ్ సిబ్బంది

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ధూల్‌పేట్‌లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. వారి నుంచి గంజాయి ప్రెస్సింగ్ మిషన్‌తో పాటు 8.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ధూల్‌పేట దిలావర్ గంజ్ ప్రాంతానికి చెందిన రాజ్ అలియాస్ కబూతర్‌వాలా రాజాసింగ్, తుల్జారాం సింగ్‌లు ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి దందా చేస్తున్నారు. ఒడిషాకు చెందిన ఆనంద్ కుమార్, ప్రకారీ దీపక్ నుంచి గంజాయి తెప్పించి నగరంలో విక్రయిస్తున్నారు. వీరికి ధూల్‌పేట్‌కు చెందిన దుర్గేష్ సింగ్, రోహిత్ సింగ్ సహకరిస్తున్నారు. వీరి దందాపై పక్కా సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీం దిలావర్‌గంజ్‌లోని ఓ ఇంటిపై దాడి చేసింది. ఎక్సైజ్ సిబ్బంది కబూతర్‌వాలా రాజాసింగ్, తుల్జాసింగ్‌ను అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 4 లక్షల విలువైన 8.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సరఫరా, విక్రయం చేస్తున్న ఆనంద్ కుమార్, దీపక్, దుర్గేష్ సింగ్, రోహిత్ సింగ్‌లు పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీమ్‌లీడర్ అంజిరెడ్డి తెలిపారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి: డీసీ

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ (డీసీ) మల్లారెడ్డి తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణిని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలుంటే నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.



గాయత్రినగర్‌లో లింక్ రోడ్డు అభివృద్ధిపై స్థానికులతో చర్చిస్తున్న భరత్ సింహారెడ్డి

లింక్ రోడ్ల పరిశీలన

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని గాయత్రినగర్, శ్రీరామ్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు మీదుగా కుత్బుల్లాపూర్ నుంచి సుచిత్రకు వెళ్లే లింక్ రోడ్లను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి స్థానికులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలోనే రూ.3 కోట్లలతో చేపట్టనున్న మూడు లింక్ రోడ్ల అభివృద్ధి పనులతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందన్నారు. కార్యక్రమంలో పాపయ్య, సతీష్, చంద్ర, నిఖిల్‌రాజు, వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, అరవిందరావు తదితరులు ఉన్నారు.



మహ్మద్ సలీమ్‌కు ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న భూపతిరెడ్డి

సీఎంఆర్‌ఎఫ్‌కు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

దుండిగల్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) :పేదల వైద్య ఖరుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం కోసం అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ దొమ్మర పోచంపల్లిలోని శ్రీసత్య సాయి కాలనీకి చెందిన మహ్మద్ సలీమ్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 60 వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాన్ని భూపతిరెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుడికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిత్యంరెడ్డి, యాదిరెడ్డి తదితరులు ఉన్నారు.



● సత్కారం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమితులైన జయశ్రీని ఆదివారం జీడిమెట్ల డివిజన్ మీనాక్షి కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోయేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రజనీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్న రాజేష్, సభ్యులు రాఘవరెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహా రెడ్డి, మహిళా మోర్చా మాజీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

- పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి)



నిందితులలతో పాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

ధూల్‌పేటలో గంజాయి ముఠా అరెస్ట్

● 8.2 కిలోల 'సరుకు' స్వాధీనం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి):ధూల్‌పేట్‌లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. వారి నుంచి గంజాయి ప్రెస్సింగ్ మిషన్‌తో పాటు 8.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ధూల్‌పేట దిలావర్ గంజ్ ప్రాంతానికి చెందిన రాజ్ అలియాస్ కబూతర్‌వాలా రాజాసింగ్, తుల్జారాం సింగ్‌లు ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి దందా చేస్తున్నారు. ఒడిషాకు చెందిన ఆనంద్ కుమార్, ప్రకారీ దీపక్ నుంచి గంజాయి తెప్పించి నగరంలో విక్రయిస్తున్నారు. వీరికి ధూల్‌పేట్‌కు చెందిన దుర్గేష్ సింగ్, రోహిత్ సింగ్ సహకరిస్తున్నారు. వీరి దందాపై పక్కా సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీం దిలావర్‌గంజ్‌లోని ఓ ఇంటిపై దాడి చేసింది. ఎక్సైజ్ సిబ్బంది కబూతర్‌వాలా రాజాసింగ్, తుల్జాసింగ్‌ను అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 4 లక్షల విలువైన 8.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సరఫరా, విక్రయం చేస్తున్న ఆనంద్ కుమార్, దీపక్, దుర్గేష్ సింగ్, రోహిత్ సింగ్‌లు పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీమ్‌లీడర్ అంజిరెడ్డి తెలిపారు



ముస్లింలతో కలిసి ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

గాజులరామారం, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి) : శాంతి, దయ, ఐక్యత వంటి ప్రవక్త బోధనలను ప్రతీ ముస్లిం పాటించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం రోడామిస్త్రీనగర్, సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో ఆదివారం మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ముస్లిం పెద్దలతో కలిసి శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జహంగీర్, అబ్దుల్, ఫిరోజ్, సయ్యద్ పాల్గొన్నారు.

అస్తవ్యస్త డ్రైనేజీతో అవస్థలు

- పరిమితికి మించి ఇళ్ల నిర్మాణం
- పెరిగిన జనాభా అవసరాలకు సరిపడని పైప్‌లైన్లు
- ఎక్కడికక్కడ లీకేజీలు
- పట్టించుకోని అధికారులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. రోడ్లపై ఎక్కడ చూసినా మురుగునీటి లీకేజీలే దర్శనమిస్తున్నాయి. బురద కారణంగా రాకపోకలకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా పద్మానగర్ ఫేజ్-2, బాపూనగర్, వాజ్‌పేయినగర్, సంజీవయ్యనగర్, అంబేద్కర్‌నగర్‌ల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది సాధారణంగానే లీకేజీలుండే ఈ కాలనీల్లో వర్షాలు కురిసాయంటే చాలు.. ఈ ప్రాంత ప్రజలంతా వామ్మో.. వర్షం వస్తుందా.. కంపును భరించాల్సిందే అని చర్చించుకోవడం పరిపాటి.



బాపూనగర్‌లో ఇదీ పరిస్థితి..

పత్రికల్లో కథనాలు వస్తేనే..

తమ కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని అధికారులకు తెలిపితే.. పట్టించుకున్న పాపన పోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ సమస్యపై దినపత్రికల్లో కథనాలు వస్తే అధికారులు కాలనీలకు వచ్చి తూతూ మంత్రంగా పనులు చేసి వెళ్తున్నారని, దీంతో మళ్లీ సమస్య పునరావృతం కావడం రివాజుగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి డ్రైనేజీ లీకేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయా కాలనీల ప్రజలు వేడుకుంటున్నారు.



పద్మానగర్-బాపూనగర్ రోడ్డులో మ్యాన్‌హోల్ నుంచి పొంగుతున్న మురుగు

దశాబ్ద కాలం నాటి పైప్‌లైన్లు..

దశాబ్దం క్రితం అప్పటి జనాభాకు అనుగుణంగా నాటి అధికారులు భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్లు వేయించారు. జీ+1 ఇళ్లు నిర్మిస్తారని అంచనా వేస్తూ పైప్‌లైన్లు నిర్మించారు. అయితే, ఏ కాలనీ, బస్తీలో చూసినా 60 గజాల స్థలమున్నా సరే జీ+1 కాకుండా ఐదంతస్తుల వరకు నిబంధనలు పాటించకుండా ఇళ్లు నిర్మించి అద్దెకు ఇస్తున్నారు. పెరిగిన జనాభా అవసరాలకు సరిపడా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయకపోవడంతో డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు పొంగి రోడ్లపై మురుగు పారుతోంది. ఉదాహరణకు.. బాపూనగర్‌లో చూసుకుంటే సుమారు 150 ప్లాట్లుండగా... ఒక్కో ప్లాటులోని ఇంటిలో రెండేసి కుటుంబాలు నివాసమున్నాయి. ఇక్కడ మొత్తం 300 కుటుంబాలకు సరిపడేలా పైప్‌లైన్ ఉంది. అయితే, ప్రతి ఒక్కరూ నాలుగైదు అంతస్తుల వరకు నిర్మించడంతో సుమారు 600 కుటుంబాలు నివాసముంటున్నట్లు సమాచారం. ఇలా ప్రతి కాలనీలో నాలుగు వంతులకు పైగా ప్రజలు నివాసముండటం వల్లే డ్రైనేజీ పైప్‌లైన్ సరిపోవడంలేదని, కొత్త పైప్‌లైన్లు వేస్తే ఈ లీకేజీల సమస్య పరిష్కారమవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అంగన్‌వాడీ వ్యవస్థ నిర్వీర్యానికి ప్రభుత్వాలు కుట్ర

సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

షాపూర్‌నగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను అడ్డుకొనేందుకు పోరాటాలే శరణ్యమని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. షాపూర్‌నగర్‌లో ఆదివారం సీఐటీయూ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్‌లోని శిశు సంక్షేమ ప్రాజెక్టు 8 సెక్టార్ల నుంచి టీఎస్‌జీఓ సంఘానికి చెందిన రెండు వందల మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని తాకట్టు పెట్టి కార్మికుల పొట్ట కొడుతోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను, 4 లేబర్ కోడ్‌లుగా చేసి, కార్మికులకు హక్కులు లేకుండా ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కనీస వేతనాలు అమలు చేసి, వారి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వ్యవస్థను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకం పేరుతో అంగన్‌వాడీ సెంటర్లను మూసి వేసేందుకు కుట్ర చేస్తోందని, దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు అంగన్‌వాడీ సిబ్బందికి సీఐటీయూ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ శ్యామల, కమిటీ సభ్యులు అనసూయ, మతిన్, అర్చన, గీత, మమత, అనంత లక్ష్మి, లక్ష్మీఅరుంధతి, హర్ష, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.



సీఐటీయూలో చేరిన వారితో భాస్కర్, లక్ష్మణ్

వారంరోజుల్లో 435 డ్రంకెన్ డ్రైవ్ కేసులు

● సైబరాబాద్ పోలీసుల వెల్లడి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి):సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారం రోజుల వ్యవధిలో 435 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడుపుత రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రోజూ ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. కమిషనరేట్ పరిధిలోని 16 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మొత్తం 435 మందిపై కేసులు నమోదు చేశామని పోలీసులు వెల్లడించారు. ఇందులో 306 మంది ద్విచక్ర వాహనదారులు, 30 మంది మూడు చక్రాల వాహనదారులు, 4 చక్రాల వాహనదారులు 97 మంది, భారీ వాహనాల డ్రైవర్లు ఇద్దరు ఉన్నారు. 21 నుంచి 30 ఏళ్ల వయస్సు ఉన్న వారే అధికంగా మద్యం తాగి వాహనాలను నడిపారని, వీరిపై 183 కేసులు నమోదు కాగా, 31 నుంచి 40 ఏళ్ల వయస్సు ఉన్న వారిపై 154 కేసులు నమోదయ్యాయి. బాధ్యతాయుతంగా ఉండాల్సిన యువతరం మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు.



రోడ్డులోకి కుంగిపోయిన ఇనుప జాలీ

వాహనదారులూ జర భద్రం!

● వరదనీటి కాలువపై కుంగిన ఇనుప జాలీ

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రసూననగర్ నుంచి వాజ్‌పేయినగర్ వెళ్లే రోడ్డులో వరదనీరు వెళ్లే కాలువపై ఏర్పాటు చేసిన ఇనుప జాలీ భారీ వాహనాలు వెళ్లడంతో కుంగిపోయింది. దానిపై నుంచి వాహనాలు వెళ్లకుండా స్థానికులు చెట్టుకొమ్మలను అడ్డుగా పెట్టారు. వాహనదారులు గమనించకుండా జాలీపై నుంచి వెళ్తే ప్రమాదానికి గుర య్యే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే ఈ ఇనుస జాలీకి మరమ్మతులు చేయించాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను సత్కరిస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

కార్మికులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

గాజులరామారం, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఎంటీ ఏఆర్ ఎంప్లాయిస్ యూనియన్‌కు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం ప్యారడైజ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఉద్యోగుల గెట్ టు గెదర్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ అభివృద్ధిలో కార్మికులే పట్టుకొమ్మలని, కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లప్పుడూ నా మద్దతు ఉంటుందన్నారు. వస్తువు ఉత్పత్తి కావాలంటే కార్మికులదే ప్రధాన పాత్ర అని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, నారాయణ, రాజయ్య, దామోదర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ రాజేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలు వురు నాయకులు, అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ నెల 25 నుంచి నిర్వహించే దుర్గాదేవి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు.


పగలూ వీధి దీపాల వెలుగులు!

టైమర్ల ఏర్పాటుపై నిర్లక్ష్యం • విద్యుత్ వృథాను పట్టించుకోని అధికారులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ వృథా అవుతోంది. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వీధి దీపాలు పలు కాలనీలు, బస్తీల్లో రాత్రి, పగలు తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతుండటంతో విద్యుత్ వృథా అవుతోంది. అంబేద్కర్‌నగర్, బాపూనగర్, శ్రీనివాస్‌నగర్, మాణిక్యనగర్ తదితర ప్రాంతాల్లో నిత్యం ఈ పరిస్థితి కనిపిస్తోంది. సాయంత్రం నుంచి ఉదయం వరకు మాత్రమే పని చేసేలా టైమర్లను ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ సమస్య నెలకొంది. ఇప్పటికైనా విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు స్పందించి సాయంత్రం 6 గంటలకు ఆన్ అయి నుంచి ఉదయం 6 గంటల ఆఫ్ అయ్యేలా వీధి దీపాలకు టైమర్లను ఏర్పాటు చేసి విద్యుత్ వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



అంబేద్కర్‌నగర్‌లో వెలుగుతున్న స్ట్రీట్‌లైట్



బాపూనగర్‌లో వెలుగుతున్న లైట్



సంస్మరణ సభలో మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

కమ్యూనిస్టులు నిస్వార్థపరులు: కూనంనేని

జీడిమెట్ల, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసే నిస్వార్థపరులు కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్‌లోని పొట్లూరి నాగేశ్వరరావు భవనంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ జాతీయ సమితి సభ్యుడు యూసూబ్ అధ్యక్షతన జరిగింది. సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కూనంనేని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మహాసభల విజయవంతానికి కృషి చేసిన వలంటీర్లను, కార్యకర్తలను సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీఎస్ బోస్ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిత్యం ప్రజా జీవితంలో ఉండే కమూనిస్టులకు ఎలాంటి మచ్చ ఉండని, నిస్వార్థపరులని అన్నారు. అందువల్లే సురవరం , సీతారామ ఏచూరి, గద్దర్ లాంటివారు మృతి చెందినప్పుడు ప్రజలు నీరాజనాలు పలికారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, నాయకులు దామోధర్‌రెడ్డి, సాయిలు, ధర్మేందర, ఏసురత్నం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

'చదువు, విలువలపై శ్రద్ధ వహించాలి'

జీడిమెట్ల, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సూరారంలోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల, వసతి గృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో వసతి గృహం సంక్షేమ అధికారి కొండలరావు సమావేశమయ్యారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు ఈ సమా వేశాన్ని నిర్వహించామని విద్యార్థుల ప్రగతిలో తల్లిదం డ్రుల పాత్ర చాలా గొప్పదన్నారు. విద్యార్థులు చదువు, విలువల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రైవేట్ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటే నెలకు 5 వేల నుంచి 6 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని, అంత ఆర్థిక స్థోమత లేని తమ పిల్లలకు ఉచిత వసతి కలిపిస్తూ విద్యాబోధన చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తల్లిదండ్రులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



సర్టిఫికెట్లు, బెల్ట్‌లు అందుకున్న పోటీదారులతో మాస్టర్లు

ఆత్మరక్షణ, శారీరక దృఢత్వానికి కుంగ్‌ఫూ దోహదం

దుండిగల్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మలోని ప్రగతి మోడల్ హైస్కూల్‌లో లయన్స్ వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం కుంగ్‌ఫూ బెల్ పరీక్ష పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న 40 మందికి సర్టిఫికెట్లు, బెల్ట్‌లను నిర్వాహకులు అందజేశారు. మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ ప్రసాద్, చీఫ్ ఎగ్జామినర్ నరేష్ యాదవ్, మాస్టర్ బి.నరేష్ పర్యవేక్షణలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుంగ్‌ఫూ సాధన వల్ల ఆత్మరక్షణ, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మాస్టర్స్ రోహిత్, హర్షిత్, లోక్షిత్, లెక్సిక, రూహి, సాయి, చరణ్, అక్షయ్, సునీల్, మహేశ్వరి, స్ఫూర్తికుమార్ పాల్గొన్నారు.



నవోదయనగర్, ప్రసూననగర్ సరిహద్దులో గుంతలుపడ్డ రోడ్డు

నవోదయనగర్‌లో గుంతలమయంగా రోడ్డు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని నవోదయనగర్‌లో రోడ్డు గుంతలమయంగా మారి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు ఇటు ప్రసూననగర్, అటు నవోదయనగర్ సరిహద్దులో ఉండటంతో రెండు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఆ రోడ్డు మరమ్మతు బాధ్యత తమది కాదంటే.. తమది కాదని పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. రెండు కాలనీల ప్రతినిధులు కలిసి సమస్యను పరిష్కరించేందుకు ముందడుగు వేయాలని వారు కోరుతున్నారు. కేవలం 20 మీటర్ల పొడవులో ఉన్న ఈ రోడ్డుపై పది గుంతలున్నాయని, వర్షం పడితే అటుగా వెళ్లలేకపోతున్నామని, సంబంధిత అధికారులు స్పందించి ఈ లింకురోడ్డును బాగు చేయించాలని రెండు కాలనీలవారు కోరుతున్నారు.